# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 19 మార్చి, 2024 | పేజీలు : 05





బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పరిశీలన

# ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు





### జిల్లా వ్యాప్తంగా 33 మంది గైర్హాజరు
### పకడ్బందీగా నిర్వహించాలన్న కలెక్టర్

**ప్రజాపక్షం/కరీంనగర్ :** పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లా వ్యాప్తంగా 75 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా రెగ్యులర విధ్యార్థులు మొత్తం 12458 మందికి గాను 12445 మంది హాజరయ్యారు. 13 మంది గైర్హాజరయ్యారు. ప్రైవేట్ విధ్యార్థులు 43 మందికి గాను 23 మంది విధ్యార్థులు హాజరయ్యారు. 20 మంది గైర్హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక తనిఖీ బృందాలు, ప్రభుత్వ పరీక్షల విభాగం సహాయ కమిషనర్, జిల్లా విధ్యాశాఖాధికారి, రాష్ట్ర పరిశీలకులు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. తొలి రోజు ఉదయం కరీంనగర్‌లోని జ్యోతినగర్‌లో గల సెయింట్ అల్ఫోన్స పాఠశాల, మంకమ్మతోటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(దన్గర్‌వాడీ)లో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర పమేలా సత్పతి తనిఖీ చేశారు. కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనపై చీఫ్ సూపరిండెంట్లను కలెక్టర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అధికారులు ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రశ్న పత్రాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సెయింట్ అల్ఫోన్స్ పాఠశాలలో దివ్యాంగులు పరీక్ష రాస్తున్న గదిని కలెక్టర్ పరిశీలించారు. వారు పరీక్ష రాసే విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఆయా చోట్ల ఫ్లయింగ్ స్కాడ్ అధికారులు వేణు కుమార్, బి.రమేస్ బాబు, చీఫ్ సూపరిండెంట్లు మోహన్ రెడ్డి, ప్రమోద, డివో లక్ష్మణ్‌రావు తదితరులున్నారు.




సందేహాస్పద లావాదేవీలపై నజర్

## పకడ్బందీగా 10వ తరగతి పరీక్షల నిర్వహణ

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లాలో పకడ్బందీగా 10వ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం రంగంపల్లిలోని సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 10వ తరగతి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.పెద్దపల్లి జిల్లాలో గత కొన్ని నెలలుగా పదవ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని వంద శాతం ఉత్తీర్ణత సాధన దిశగా ప్రత్యేక కార్యాచరణ అమలు చేశామని, ప్రస్తుతం విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాలలో ఎట్టి పరిస్థితులలో ఎవరు కూడా సెల్ ఫోన్ తీసుకుని వెళ్లకుండా పకడ్బందీగా చెక్ చేస్తున్నామని, పరీక్ష కేంద్రాలకు ఎవరికి సెల్ఫోన్ అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.పరీక్షా కేంద్రాలకు సకాలంలో విద్యార్థులు చేరుకునేందుకు అవసరమైన రవాణా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యా శాఖ అధికారి ఈరోజు 5 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లాలో మొదటి రోజు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి పేర్కొన్నారు.జిల్లాలో 45 పరీక్షా కేంద్రాలలో సోమవారం నిర్వహించిన పదవ తరగతి తెలుగు పరీక్షలో 7,725 విద్యార్థులకు గాను 7716 మంది విద్యార్థులు హాజరు కాగా, 99.9 శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 17 పరీక్షా కేంద్రాలు, డి.ఈ.ఓ. 5 పరీక్షా కేంద్రాలను సందర్శించారనీ, మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు.

### ఎన్నికల నియామవళి నిబంధనలు
## తప్పనిసరిగా పాటించాలి

### కరీంనగర్ సిపి అభిషేక్ మొహంతి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలయినందున ప్రజలు, రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. పాటించాల్సిన ఎన్నికల కోడ్ నిబంధనలను వివరించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్స్ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ఎంతో పకడ్బందీగా అమలు చేయుటకు అవసరమైన అన్ని చర్యలు పోలీసు శాఖ తరపున తీసుకుంటామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఎన్నికల విధులు నిర్వహించే పోలీసు అధికారులందరికీ అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కరీంనగర్ సిపి అభిషేక్ మొహంతి ఐపిఎస్ కోరారు.

**సోమవారం మాత్రమే ఫిర్యాదుల స్వీకరణ**

అధికారికంగా లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించబడినందున ఎన్నికల విధుల్లో పోలీసులు నిమగ్నమై ఉంటారని, కావున బాధితుల నుంచి ఫిర్యాదుల స్వీకరణ కరీంనగర్ కమిషనరేట్ కాంప్లైంట్ సెల్‌లో ప్రతి సోమవారం మాత్రమే స్వీకరించబడునని సిపి అభిషేక్ మొహంతి తెలిపారు. నేటి నుంచి నియమం అమలవుతుందని, ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.



## పరీక్ష కేంద్రాల వద్ద నిఘా



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** పదవ తరగతి పరీక్షలు నేటి నుండి ప్రారంభమైన దృష్ట్యా జిల్లా కేంద్రంలోని పరీక్ష కేంద్రాలవద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి సిఐ ఆర్ కృష్ణ తెలిపారు. ఏ సి పి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని పరీక్ష కేంద్రాల వద్ద తమ సిబ్బందితో నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, పరీక్ష కేంద్రాల సమీపంలో ఎవరు కూడా ఉండకూడదని, పరీక్ష కేంద్రాలలోనికి మొబైల్ ఫోన్ లు తీసుకోకూడదని, పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు పరీక్ష ముగిసే వరకు మూసివేయాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ బందోబస్తు కార్యక్రమంలో ఎస్సై లక్ష్మణరావు, రూరల్ ఎస్సై మల్లేశం పాల్గొన్నారు.

## ఇరు వర్గాల మధ్య ఘర్షణ





**ప్రజా పక్షం /ముత్తారం :** పెద్దపల్లి జిల్లా జయశంకర్ భూపాలపల్లి జిల్లా రెండు జిల్లాల సరిహద్దు అయిన ఓడేడ్ మానే రోడ్డుపై తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్డు వేసిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలం గరిమిళ్ళపల్లి గ్రామస్తులు 13 లక్షల 50 వేల రూపాయలతో టెండర్ దక్కించుకొని ఓడేడ్ మానేరు వాగుపై తాత్కాలికంగా మట్టి రోడ్డు వేసి టోల్ గేటు పెట్టి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న సంగతి విధితమే. కాగా ఆదివారం ఓడేడు, గరిమిళ్లపెల్లి గ్రామాలకు చెందిన కొందరు వ్యక్తులు టోల్ గేట్ వద్ద ఒకరిపై ఒకరు దాడికి దిగినట్లు తెలిసింది. అయితే టెండర్ నిబంధనలు గరిమిళ్ళపల్లి గ్రామస్తులు పాటించడం లేదంటూ ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలు పాటించకుండా ఉండడమే గొడవకు ప్రధాన కారణంగా తెలుస్తుంది. దాడికి యత్నించిన వారి వివరాలు తెలియా రాలేదు.

## 100 శాతం హాజరు

**ప్రజాపక్షం /ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారంమండలంలోని దర్యాపూర్ ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో సోమవారం పది పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైయ్యాయి. ఆదర్శ పాఠశాలలో 227 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. ముత్తారం మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 227 మంది విద్యార్థులు ఉండగా అందులో 94 మంది పురుషులు, 133 మంది మహిళా విద్యార్థులు ఉన్నారు. కాగా మొదటి రోజు జరిగిన పరీక్షలకు 100 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు అయా కేంద్రాల నిర్వహణ అధికారులు తెలిపారు.

### పాఠశాలలో చలివేంద్రం ఏర్పాటు

**ప్రజాపక్షం/ముత్తారం :** వేసవికాలంలో విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులు ఉండవద్దని ఉద్దేశంతో ముత్తారం మండలంలోని పారుపల్లి ప్రభుత్వ పాఠశాలలో చలివేంద్రం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ యూత్ యువ నాయకుడు ఇనుముల ప్రదీప్ దృష్టికి తీసుకురాగా వెంటనే తన స్పందించిన ప్రదీప్ విద్యార్థులకు తాగునీటి కోసం సొంత ఖర్చులతో అంగన్వాడి కేంద్రంతో పాటు , ప్రభుత్వ పాఠశాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. చలివేంద్రాలు ఏర్పాటు చేసిన ఇనుముల ప్రదీప్‌కు ఉపాధ్యాయులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## లావాదేవీలు ఎప్పటికప్పుడు పరిశీలించాలి

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నగదు లావాదేవీలను ఎప్పటికప్పుడు పరశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బ్యాంకు అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల నిబంధనలు,అధిక మొత్తం నగదు లావాదేవీలపై బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ పకటించిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని అన్నారు.50 వేల కంటతే ఎక్కువ మొత్తంలో ఆర్థిక లావాదేవీలు జరుపుతున్న ఖాతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు.ప్రతి రోజు బ్యాంకుల వారీగా లావాదేవీల రిపోర్టులను అందజేయాలని సూచించారు. ఏప్రిల్ 18 నుండి అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయనున్నందున వారికి నూతన బ్యాంకు ఖాతాలను తెరవాలని అన్నారు.అనంతరం బ్యాంకు లావాదేవీలు,క్యూ ఆర్ కోడ్ వంటి అంశాలపై ఈడీఎం నదీమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఎల్.డి.ఎం. చంద్రశేఖర్,వివిధ బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్:** మండల కేంద్రంలోని ప్రాథమిక సెకండరీ పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తనిఖీ చేశారు. అలాగే పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు కల్పించిన సదుపాయాలపై ఆరా తీశారు. మొదటి రోజు సెకండ్ లాంగ్వేజ్ లో 209 మంది విద్యార్థులకు గాను ఒకరు మాత్రమే గైరాయిజరయ్యారు అని ఎంఈఓ శంకర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ మండలంలోని కాల్వతాండ గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో కాసేపు మాట్లాడారు.ప్లిలకు డిజిటల్ క్లాసులు ఎలా బోధిస్తున్నారు అని ఆరా తీశారు.ఆయన వెంట ఎంపీఓ అజీజ్ ఖాన్ ఉన్నారు.

## విద్యుత్ మరమ్మత్తుల కోసం నిధులు విడుదల



**ప్రజాపక్షం/కడెం:** కడెం ప్రాజెక్టు విద్యుత్ మరమ్మత్తుల కోసం 3.81 కోట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి,ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చిత్రపటాలకు సోమవారం మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ రైతుల కష్టాలను కన్నీళ్లను తుడిచే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.కడెం ప్రాజెక్ట్ మరమ్మత్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 5.46 కోట్లు విడుదల చేసి,మళ్లీ విద్యుత్ మరమ్మత్తుల కోసం 3.81 కోట్లు విడుదల చేయడం చాలా హర్షించదగ్గ విషయమని వారన్నారు.ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రత్యేక చొరవ వల్లే కడెం ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కు మండల రైతాంగం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బరుపటి రమేష్,మాజీ అధ్యక్షులు గొల్ల వెంకటేష్,భూషణ్ తదితరుల పాల్గొన్నారు.

### ఉరి వేసుకుని ఇద్దరి ఆత్మహత్య





**ప్రజాపక్షం/తానూర్:** మండల కేంద్రంలో వేరు వేరు గ్రామాలలో ఇద్దరు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. దౌలతాబాద్ గ్రామానికి చెందిన రాజులలో వెంకన్న(50) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు ఎస్ఐ లోకం సందీప్ తెలిపిన వివరాలు ప్రకారం .ఆర్థిక ఇబ్బందులు,అప్పులు కావడంతో సోమవారం ఉదయం 7.30 నిమిషాలకు ఇంటి నుంచి బయలుదేరి గ్రామ శివారులోని వేపచెట్టుకు ఉరేసుకొని చనిపోయినాడు. అని అతని భార్య రాజులొల్ల బోజాభాయ్,ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్రి గ్రామానికి చెందిన కదం అంబాజీ వయస్సు(35) ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం గత కోన్నా రోజులుగా తాగుడికి బాసిసై జీవితం పైన విరక్తి చెంది ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకొని చనిపోయినాడు, అని తన భార్య కదం సంగీత,పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లోకం సందీప్ తెలిపారు.

## నిరుపేదలకు రంజాన్ తోఫాలు పంపిణీ

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** రంజాన్ పండుగ పురస్కరించుకొని నిరుపేదలకు రంజాన్ తోఫాలు పంపిణీ చేయడం జరిగిందని సఫా బైతుల్ మాల్ ప్రతినిధులు జనాబ్ లియాఖత్ అలీ ఖాన్, ముఫ్తీ రషీద్ సాహెబ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు తమ SBM సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం కుల మతం తేడా లేకుండా వాళ్ళ అవసరాలను బట్టి సహాయం చేస్తున్నామని, నిరుపేద వితంతువులు, నిస్సాహయులైన వృద్ధులకు నెలనెలా పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని అల్లాహ కృప వల్ల ఈ కార్యక్రమాలు నిత్యం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.



## టెన్త్ విద్యార్థులకు ఉచిత వాహన సౌకర్యం



**ప్రజాపక్షం/లోకేశ్వరం:** 10వ తరగతి పరీక్షలు రాస్తున్న సందర్భంగా మా అమ్మనాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చే విద్యార్థిని విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు వచ్చే సమయంలో వారు ప్రయాణించే వాహనం ఇబ్బందులకు గురి అయినచో వారు సరైన సమయంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోక ఆరోజు రాసే పరీక్షను కోల్పోతారు. ఇట్టి విషయాన్ని గమనించిన మా అమ్మనాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు వారికోసం వాహనాన్ని ఉచింతంగా ఏర్పాటు చేయడం జరిగింది.అలా ఇబ్బందులకు గురి అయిన వారు 9912267973 ఫోన్ చేసి వినియోగించు కోవాలని విద్యార్థులకు వివరించడం జరిగింది.(వాహనం ఉదయం 8 గంటల నుండి లోకేశ్వరంలో అందుబాటులో ఉంటుంది)ఈ కార్యక్రమంలో లోకేశ్వరం వైస్ ఎంపీపీ ఎం.నారాయణ రెడ్డి,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సంటెన్న, రాజేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితునికి నగదు ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/కడెం:** మండలంలోని నర్సాపూర్ గ్రామంలో పేద ఆదివాసి గిరిజనుడు కుడి మేత అమృత్ రావు గత ఎడాది నుండి క్యాన్సర్ వ్యాధి సోకడంతో తమ కుటుంబాన్ని పోషించలేక డబ్బులు లేక వైద్యం చేయించుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారు పై విషయాన్ని తెలుసుకున్న స్థానిక నాయకులు జాడి జనార్ధన్,జంగం రమేష్,గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్ పద్మ,పరమేశ్వర్,మాజీ జి.పి.వార్డు సభ్యులు మందు రాజన్న, స్థానిక గ్రామ మాజీ సర్పంచ్ కుడి మేత బాదు రావు ఆధ్వర్యంలో పై బాధిత కుటుంబానికి మొత్తం 4 వేల రూపాయలు నగదు ఆర్థిక సాయం అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు పై బాదిత కుటుంబానికి దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించి పై కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు.దాతు నర్సాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కుడిమెత బాదు రావు ఫోన్ పేసెల్ సెంబర్ 7997636335 సంప్రదించాలని వారు పేర్కొన్నారు.

## పరామర్శించిన మాజీ ఎంఎల్ఏ



**ప్రజాపక్షం/బైంసా:** వట్టోలి గ్రామంలో షార్ట్ సర్క్యూట్ వల్ల ఇళ్లు కాలిపోయిన ఎగ్గాం పెద్ద భూమన్న, నడిపి సాయన్న,చిన్నసాయన్న లని పరామర్శించిన ముధోల్ నియోజకవర్గ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే.వారికి ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. తక్షణ సాయం కింద 11000/ రూపాయలు 150కిల్లోల బియ్య అందించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ జుట్లు అశోక్,మాజీ ఎంపీపీ భోజరాం పటేల్,వైస్ ఎంపీపీ నారాయణ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, మున్సిపల్ మాజపీ వైస్ చైర్మన్ ఓం ప్రకాష్‌లడ్డా,తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జెసి



ప్రజాపక్షం/ సుల్తానాబాద్: సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్లో 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని పెద్దపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాలు సందర్శించారు. జెసి వెంట తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి ఉన్నారు. సోమవారం నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు సుల్తానాబాద్ పట్టణం తోపాటు మండల వ్యాప్తంగా ఎలా జరుగుతున్నాయని తాసిల్దార్ ను అడిగి తెలుసుకున్నారు.

## సిఐని సన్మానించిన గోశాల ఫౌండేషన్ సభ్యులు



ప్రజాపక్షం /సుల్తానాబాద్ : సుల్తానాబాద్ పట్టణం లోని శ్రీ పెరిగిద్ద ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద గల శ్రీధర్మశాస్త్ర గోశాల ఫౌండేషన్ సభ్యులు సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి నీ, మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు , మున్సిపల్ కమిషనర్ కట్ల వేణు మాధవ్ లను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి గోమాత ప్రతిమను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు కు గోశాల కు సంబంధించిన పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లగా వారు సానుకూలంగా స్పందించి అట్టి సమస్యలకు పరిష్కారానికి తమ వంతు సహకారాలు అందిస్తామని తెలిపారని చెప్పారు, మన హిందూ సాంప్రదాయాల్లో గోమాతకు ఎంతో ప్రాధాన్యత ఉందని అటువంటి గోమాత ను కాపాడుకునే భాగంలో మా వంతు సహకారాలు అందిస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో గోశాల వ్యవస్థాపక అధ్యక్షుడు బండారి సూర్య , గుండా రవీందర్, గోశాల సభ్యులుజక్కీ రమేష్, నల్ల వెంకటేష్, నాగిశెట్టి నగేష్,తమనవేని సతీష్, ఎనగందుల శివకృష్ణ. కనుకుట్ల రవి ,సురేష్ శర్మ , హరీష్ పటేల్, రాందాస్ పలువురు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

ప్రజాపక్షం/బైంసా: బైంసా పట్టణంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. నేటి నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి.ఉదయం 9.30 నుండి 12.30వరకు పరీక్ష కొనసాగనుంది.నిమిషం నిబంధన ఎత్తివేతతో ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు సైతం విద్యార్థులను పరీక్ష కేంద్రానికి అనుమతించారు.జిల్లాలో మొత్తం 47 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఇందులో ప్రభుత్వ పరీక్ష కేంద్రాలు 37 ప్రైవేట్ పరీక్ష కేంద్రాలు 10 ఉన్నాయి.పరీక్షల నిర్వహణ కోసం 493 మంది సిబ్బంది నియమించారు.పరీక్షలు జరుగుతున్న సమయంలో పరిసరాలలో ఉన్న జిరాక్స్ సెంటర్ల మూసి వేయాలని కలెక్టర్ ఆదేశించారు.పరీక్ష సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంది.

### బ్యాంకింగ్ ఉద్యోగ కల్పనకు ఉచిత శిక్షణ...

# మార్చి 25 వరకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ లో 2 నెలల నాన్ రెసిడెన్షియల్ ఫ్రీ ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు పెద్దపల్లి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రైనింగ్ ప్రోగ్రాం పూర్తయిన తర్వాత ప్రైవేట్ బ్యాంకుల్లో ప్లేస్ మెంట్ ఉంటుందన్నారు. గ్రాడ్యుయేట్, 26సంవత్సరాల కంటేతక్కువ వయస్సు ఉన్న అర్హులైన అభ్యర్థులు www.tsbcstudycircle.cgg.gov.in వెబ్ సైట్ లో మార్చి 25 వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, కేవలం బీసీ అభ్యర్థులు మాత్రమే అర్హులని, ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ను మార్చి 31న ఉమ్మడి జిల్లా కరీంనగర్ లో నిర్వహిస్తారని, అభ్యర్థి తల్లిదండ్రుల వార్షికాదాయం 5 లక్షల లోపు ఉండాలనీ, ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ లో వచ్చిన మార్కుల ఆధారంగా (30) మంది అభ్యర్థులను ఎంపిక చేసి ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందనీ, సమాచారం కొరకు 04029303130 నందు సంప్రదించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

## నేడు పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




ప్రజాపక్షం/యైటింక్లయిన్ కాలనీ: ఈ నెల 19 మంగళవారం రామగుండం కార్పొరేషన్ పరిధి వీర్లపల్లి గ్రామంలోని వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గోదావరిఖని రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కమిషనరేట్ పరిధిలోని వీర్లపల్లి గ్రామంలోని వృద్ధాశ్రమం ఆవరణలో, ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో కన్ను, ముక్కు, చెవి, గుండె, పరీక్షలతో పాటు, మొత్తం బాడీ పరీక్షలు చేసి, అవసరమైన మందులు, పరికరాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని వీర్లపల్లి, అల్లూరు, కేకే నగర్, మారేడు పాక, పెద్దంపేట, సింగిరెడ్డిపల్లి, లక్ష్మీ పురం, తదితర గ్రామాల ప్రజలు ఈ ఆరోగ్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుని చికిత్స పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ శిబిరాన్ని ఉదయం 10 గంటలకు పోలీస్ కమిషనర్, కార్పొరేషన్ కమిషనర్, చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని సీఐ రవీందర్ వివరించారు.

# పద్మశాలి కార్పొరేషన్ పట్ల హర్షం



రామగిరి/ ప్రజాపక్షం : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి మండలి సమావేశములో పలు తీర్మానాలతో పాటు 16 కార్పొరేషనులను ఏర్పాటుకు ఆమోదం తెలుపడం అందులో నేతన్నలు, పద్మశాలీల అభివృద్ధికొరకు పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం చేయడం పట్ల పద్మశాలీలు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం రామగిరి మండలం నాగపల్లి గ్రామంలో విలేకరుల సమావేశంలో పద్మశాలి కులస్తులు మాట్లాడుతూ తెలంగాణ పోరాటంలో తొలి, మలిదశ పోరాట ఉద్యమంలో పద్మశాలీల పాత్ర చాలా ఉందని అటువంటి తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పద్మశాలీలను ఆదుకోవడంలో గత ప్రభుత్వం చిన్నచూపు చూసిందని, వారి ఉపాధి, సంక్షేమం కోసం కనీస ఏర్పాట్లకోసం ఎలాంటి కార్యక్రమం చేయలేదని, నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వం పద్మశాలీల అభివృద్ధికై ఆలోచన చేయడం పట్ల హర్షం తెలియజేస్తూ, కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం చేసినందులకు అలాగే తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మెన్ గా పద్మశాలి కులస్థుడగు మాజీ శాసనసభ్యులు ఈరవత్రి అనీల్ కుమార్ నియమించడం పట్ల రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు పద్మశాలీల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.

### 19న రైతునేస్తం

# కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి**

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : మార్చి 19న ఉదయం 10 గంటల నుంచి 1130 గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించి శాస్త్రవేత్తలు రైతుల సందేహాలను నివృత్తి చేస్తారని, ఇట్టి కార్యక్రమాన్ని జిల్లాలోని మూడు రైతు వేదికలలో ప్రదర్శించు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు వీక్షించి సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరిలో ప్రస్తుతం పాటించవలసిన మెలకువలపై డాక్టర్ బి. శ్రీనివాస్ జగిత్యాల నుంచి రైతులకు సూచనలు అందిస్తారని, అనంతరం ఆయిల్ పామ్ సాగులో తీసుకోవాల్సిన మెలకువల గురించి డాక్టర్ రాజశేఖర్ కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయం నుంచి రైతులకు సలహాలు ఇస్తారని, డాక్టర్ కే.కవిత వేసవిలో సాగు చేసే కూరగాయలు వాటిపై వాడే పురుగు మందు అవశేషాల గురించి రైతులకు వివరిస్తారని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించు రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ బి. గోపి పాల్గొంటారని, రైతులంతా తమ, తమ రైతు వేదికల నుండి ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎంఎల్ఏకు కృతజ్ఞతలు తెలిపిన ఆర్యవైశ్య సంఘం నాయకులు



ప్రజాపక్షం /సుల్తానాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్యుల చిరకాల కోరిక ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు దానికి సహకరించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింత కుంట విజయ రమణారావు కి ఎలిగేడు మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు కృతజ్ఞతలు తెలిపి సన్మానించడం జరిగినది.ఈ సందర్భముగా కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమని సంఘ నాయకులు అన్నారు.అనంతరం కార్పొరేషన్ చైర్మన్ గా కాల్వ సుజాత నియమించడం పట్ల ఎలిగేడు కేంద్రంలో స్వీట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎలిగేడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎల్లంకి రాజేశం, తాటిపల్లి సతీష్ బాబు, ఉమ్మడి జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాదూరి మల్లేశం, మల్యాల రమణయ్య,తాటిపల్లి రమేష్ బాబు, పాత మారుతి, కేశెట్టి విద్యాసాగర్ , మండల కోశాధికారి కేశెట్టి నాగభూషణం , మండల నాయకులు కేశెట్టి లక్ష్మణ్ కుమార్, లింగమూర్తి, రవికుమార్. మల్యాల వేణుగోపాల్ ,గంప రాజశేఖర్, భాస్కర్, పాత తిరుపతయ్య, శ్రీనివాసు, జనార్దన్ యువజన సంఘం నాయకులు మాదూరి పృథ్వి , కేశెట్టి విక్రమ్, మణికంఠ ,ఎలుగూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో ఎస్‌బిడి 04

## నీటి సమస్యలు లేకుండా చేతిపంపుల రిపేర్లు



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా చెడిపోయిన చేతిపంపులను బాగు పరుస్తున్నామని స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని 14వ వార్డ్ పూసాలలో చేతిపంపులకు మరమ్మత్తులు చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా నీటి సమస్యలు తలెత్తకుండా అన్ని వార్డులలో చెడిపోయిన హ్యాండ్ బోర్లు మరమ్మత్తులు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



ప్రజాపక్షం /సుల్తానాబాద్ : ఈనెల 20వ తేదీ బుధవారం నిర్వహించే ఉచిత దంత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ పబ్లిక్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ పేర్కొన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఆవరణలో తెలంగాణ డెంటల్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్య నిపుణులతో ఉచిత దంత వైద్య శిబిరం, జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవునికి సోకే అన్ని రోగాలకు కారణం దంతాలు కాబట్టి దంతాలను రక్షించుకుంటే అన్ని అవయవాలు రక్షించుకోవచ్చు అని, 20వ తేదీ బుధవారం రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు జరిగే ఈ ఉచిత దంత వైద్య శిబిరాన్ని ప్రజలు, తల్లిదండ్రులు,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఉచిత దంత వైద్య శిబిరా పోస్టర్ ఆవిష్కరించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ డెంటల్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు మణిదీప్ , పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ,ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ వేడుకలు



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ గ్రామంలో శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ వేడుకలు సోమవారం ఘనంగా ప్రారంభ మైనట్లు ఆలయ కార్యనిర్వహాణాధికారి వడ్లూరి అనూష తెలిపారు. సోమవారం యాగశాల ప్రవేశం, గణపతి పూజ, పుణ్యాహవచనం, ఉత్సవ మూర్తులకు స్నపనం, అంకురారోహణ, అగ్ని ప్రతిష్టాపన, ధ్వజరోహణ, నిత్యబలిహారణం, నీరాజన, మంత్రపుష్పములు జరిపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, పోరండ్ల శంకరయ్య, ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**ప్రజాపక్షం/బుగ్గారం:** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని వివిధ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు సోమవారం పరీక్షలకు హాజరైనట్లు బుగ్గారం మండల విద్యాధికారి బత్తుల భూమయ్య తెలిపారు. బుగ్గారం మండలంలో వివిధ పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య 148 మందికి హాజరయ్యారని అన్నారు. జడ్పీహెచ్ఎస్ బుగ్గారం పరీక్ష కేంద్రంలో సోమవారం ప్రారంభ మైన పదవ తరగతి పరీక్షలకు అవసరమైన వసతులు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరిడెంట్‌గా జీవన్ కుమార్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా వసంతరాణి వెహికల్ ఇంచార్జ్ సిట్టింగ్ స్క్వాడ్‌గా చంద్రశేఖర్ వ్యవహరించారు.

## వైస్ ఎంపిపి పదవి కైవసం చేసుకున్న కాంగ్రెస్



**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ అర్బన్ మండల పరిషత్ మెజారిటీ ఎంపీటీసీలు మద్దతు తెలపడంతో (చీర్లవంచ ఎంపీటీసీ) వనపర్తి దేవ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అర్బన్ మండల పరిషత్ ఆవరణలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు. వైస్ ఎంపీపీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకట స్వామి, కూరగాయల కొమురయ్య, పాత సత్య లక్ష్మి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్, కనికరపు రాకేష్, చిలక రమేష్, పుల్కం రాజు, బింగి మహేష్, గుడూరు మధు, ఇపువ్వుల అజయ్, తోట రాకేష్, తోట లహరి, గుడిసె కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన ఎఎన్ఎంలు



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధిః** వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు మూడు నెలల నుండి జీతాలు, 7 నెలల పీఆర్సీ బకాయిలు విడదుల చేయాలని , ఎలాంటి రాత పరీక్షలు లేకుండానే వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 17 వేల మంది ఉద్యోగులు 3 నెలలుగా జీతాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని సెకండ్ ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పడాల మమత తెలిపారు. ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నిషీయన్లు అన్ని క్యాడర్ల ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో అన్ని పిహెచ్‌సిలో గ్రామాల్లో నల్ల బ్యాడ్జీలతో విధులు నిర్వర్తించామని మమత వెల్లడించారు. విధుల్లో కోరత కొందరు ఎస్సెస్సి పరీక్షా కేంద్రాల వద్ద డ్యూటీలు చేశామన్నారు ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ మూడు డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. జీతాల కోసం 3 నెలల నుంచి వేచి చూశామని ఓపిక నశించి విధిలేని పరిస్థితుల్లో నల్లబ్యాడ్జీలతో విధులు నిర్వహించామని మమత పేర్కోన్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే ఈనెల 25 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తామని ఉద్యోగుల పక్షాన పడాల మమత ప్రభుత్వాన్ని హెచ్చారించారు.

# నంది విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎంఎల్ఎ



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మండలంలోని కుస్తాపూర్ గ్రామంలోని ముఖ ద్వారం ప్రధాన కూడలిలో నూతనంగా ఏర్పాటు చేసిన నంది విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యేకు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులతో కలిసి ప్రారంభించారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సంజయ్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సరోజన ఆదిరెడ్డి, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు, ఎంపిటిసి దేవ ముత్తమ్మ మల్లయ్య, మాజీ సర్పంచ్ ద్యాగ గంగారెడ్డి, సిరిపూర్ పిఎసిఎస్ చైర్మన్ అంజిరెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అద్యక్షుడు ఏనుగు రామ్ రెడ్డి, నాయకులు సంతోష్, గ్రామ ఆలయ అభివృద్ది కమిటీ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిభిరం



**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య ఆసుపత్రి యుపీఎస్సీలో స్థానిక ఏరియా ఆసుపత్రిలోని సంపూర్ణ సురక్ష కేంద్రం (ఐపిసిసి) ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్బంగా వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్ హెచ్ఐవి వ్యాధితో పాటు సెక్సువల్ ట్రాన్స్మిషన్ డిసీజెస్ లపై ప్రజలకు అవగాహన కల్పిస్తు వ్యాధి నిర్దారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సంద్బంగా 52 మందికి పరీక్షలు చేసి, గర్భిణీలకు టీబి వ్యాధిగ్రస్తులకు హెచ్ఐవి , సుఖ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. భావితరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరికి హెచ్ఐవి వ్యాధిపై అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్, ఐసిటిసి కౌన్సిలర్ మల్లిఖార్జున్, ఎస్ఎస్‌కే, మేనేజర్ సంతోష్ ల్యాబ్ టెక్నీషీయన్‌లు సాజీద్ అలీ, శ్రావణ్, ఎస్ఎస్ కె ఔట్రీచ్ వర్కర్, యూపీఎస్సీ సిబ్బంది, స్వచ్చంద సంస్థ సిబ్బంది, గర్భిణీలు టీవి వ్యాధిగ్రస్తులు ప్రజలు పాల్గొన్నారు.

## వర్షాలతో నష్టోపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



**ప్రజాపక్షం/వీణవంక :** వీణవంక మండలంలోని ఎల్బాక గ్రామాన్ని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వర్ణ వెంకటరెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్ లు సందర్శించి అకాల వర్షాలతో నష్టపోయిన మొక్కజొన్న, వరి పంటలను పరిశీలించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అకాల వర్షాలతో నస్టపోయిన పంటలను పరిశీలించడానికి సర్వే కార్యక్రమాలు చేపట్టి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పంట నష్టపరిహారాలు ఇప్పటి వరకు చెల్లించలేదని వాపోయారు. ఒక్కో ఎకరానికి రూ.50 వేల వరకు నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్వింటాలుకు రూ.3200 మద్దతు ధర చెల్లిస్తామన్న హామీని అమలు చేయాలన్నారు. ఎన్నికల సంధర్బంగా బహిరంగంగా ప్రకటించాలన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారంగా పెట్టుబడికి రెండింతలు రైతులకు సహాయం చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వాలు మారినా పార్టీలు మారినా రైతుల జీవన విధానంలో మార్పు రావడం లేదన్నారు. ఇప్పటికీ 61 శాతం వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. అందుకే వ్యవసాయ రంగాన్ని పరిరక్షించి నిధులు కేటాయించాలన్నారు. కలెక్టర్, వ్యవసాయ శాఖ మంత్రి జోక్య చేసుకుని నష్టపరిహారం విషయంలో నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు మూదం బుచ్చయ్య, రోండ్ల ఐలయ్య, మడికొండ ఎల్లయ్య, మాడ తిరుపతిరెడ్డి, నూగిల శంకర్, పోల్ రాజు, పూదరి శ్రీనివాస్, తెడ్ల శంకర్, తెడ్ల సతీష్, మూదం తిరుపతి, ఎలవేణి కుమార్, జెల్ల తిరుపతి, రోండ్ల జగ్గులు తదితరులున్నారు.

# ప్రశాంతంగా పది పరీక్షలు

**ప్రజాపక్షం/ ధర్మపురి :** ధర్మపురిలో పది పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. ధర్మపురితో పాటు మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలకు చెందిన 655 మంది విద్యార్థులుండగా సోమవారం 655 మంది పరీక్షకు హజరయ్యారు. చీఫ్ సూపరిండెంట్ల ఆధ్వర్యంలో టిఎస్ఎమ్మెస్ మగ్గిడి పాఠశాలకు చెందిన 210 మంది జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలకు చెందిన 170 మంది ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 140 మంది, ఏసిఈ పాఠశాలకు చెందిన 135 మంది విద్యార్థులు పరీక్షలు రాసారు. ఉదయం 9.30 నుండి 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించారు. చీఫ్ సూపరిండెంట్లుగా ఆర్. వెంకటరమణ, పి. మహేందర్, బుచ్చన్న, డివోలుగా సునీల్, ప్రభాకర్,



మల్లేశం, మధుకర్ రెడ్డిలు వ్యవహరించారు.

# రాజన్న సన్నిధిలో ఐజి రంగనాథ్ దంపతులు



**ప్రజాపక్షం/వేములవాడ :** వేములవాడ రాజన్న సన్నిధిలో ఐజి రంగనాథ్ దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐజి ఆలయంలోకి రాగానే అర్చకులు స్వస్తి స్వాగతం పలికారు. ఆలయంలో ప్రధాన మొక్కుబడి అయిన కోడె మొక్కులు చెల్లించుకున్న అనంతరం స్వామి వారిని దర్శించుకొన్నారు. ఆశీర్వచనం మండపంలో అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఆలయ పర్యవేక్షకులు నాగుల మహేష్, డిఎస్పి నాగేంద్ర చారి, టౌన్ సిఐ కరుణాకర్, రూరల్ శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాల నీరు కోసం ఎంఎల్ఎకు విజ్ఞప్తి



**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని నూకపల్లి, ముత్యంపేట తదితర గ్రామాలు వరద కాలువ నీటిపై ఆధారపడి రైతులు పండించే పంటకు సకాలంలో నీరు అందించేందుకు వరద కాలువ గేట్లు ఎత్తేసి రైతులను ఆదుకోవాలని నూకపల్లి గ్రామానికి చెందిన మిట్టీ శీను కార్యకర్త సోమవారం స్థానిక ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం ను కోరగా స్పందించిన ఎంఎల్ఏ సంబంధిత అధికారులతో మాట్లాడి పొట్ట దశలో ఉన్న పోలాలకు నీరు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## అనాధ వృద్ధులకు అండగా కళ్యాణి విద్యార్థులు




**ప్రజాపక్షం/బుగ్గారం:** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రాల్లోని కళ్యాణి అకాడమిక్ హైట్స్ పాఠశాల విద్యార్థులు సోమవారం మంచిర్యాలకు చెందిన శ్రీ సాయి అనాధ వృద్దాశ్రమానికి అండగా నిలిచారు. తమవంతు సహాయంగా వృద్దులకు రూ.7వేలు రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్బంగా పాఠశాల ప్రిన్సిపాల్ జీవన్ మాట్లాడుతూ విద్యార్థులు సేవాగుణం అలవార్చుకోవాలని, మానవసేవే మాధవసేవా అని తెలిపారు. అదేవిధంగా విరాళం అందించిన విద్యార్థులను అభినందించారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/చొప్పదండి :** మండల పరిధిలోని రాగంపేట గ్రామానికి చెందిన నీలి శ్రీనివాస్ వెన్నుపూస దెబ్బతిని అనారోగ్యంతో బాధపడుతున్న విషయం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకుపోగా ఆయన ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సంధర్బంగా బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలుపగా పలువురు ఇప్ప శ్రీనివాస్ రెడ్డిని అభినందించారు.

## సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యం

### ఐసిడిఎస్ ఎసిడిపిఒ అరవింద



ప్రజాపక్షం/శంకరపట్నం : మండల పరిధిలోని ఎరడపల్లి గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్‌వాడీ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషణ పక్వాడ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైె ఏసిడిపివో అరవింద మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మహిళలకు చిన్నారులకు రక్తహీనత, ఇతర బలహీనతలు లేకుండా ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన , అక్షరాభ్యాసం, పౌష్టికాహారంపై అవగాహన కల్పించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శోభ, స్వరూప, సుభద్ర, ఏఎన్ఎంలు గర్భిణీ స్త్రీలు, చంటిపిల్లల తల్లులు, చిన్నారులున్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ఎంపిటిసి ప్రయాణ సౌకర్యం



ప్రజాపక్షం/చొప్పదండి : చొప్పదండి మండల పరిధిలోని రాగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ముప్పై మంది పదో తరగతి విధ్యార్థిని, విధ్యార్థులకు రాగంపేట గ్రామానికి చెందిన ఎంపిటిసి, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పరీక్షా కేంద్రాలకు వెళ్లడానికి ఆటో సౌకర్యం కల్పించారు. ఈ సంధర్భంగా ఆయన గ్రామ పెద్దలతో కలిసి విధ్యార్థులకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముంజాల అశోక్, సింగసాని కనకయ్య, గుండె వెంకటేస్, ఐతరవేని మల్లేశం, గొల్లపల్లి మునీందర్, ముత్యాల శ్రీనివాస్, కనకయ్య, మేకల రాములు, తిరుపతి, రాజేషం తదితరులు పాల్గొన్నారు.

## పెగడపల్లి రాజన్న ఆలయ కమిటీ ఏకగ్రీవం

ప్రజాపక్షం/పెగడపల్లి : జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని స్వయంభూ రాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా ఒరుగుల శ్రీనివాస వైస్ చైర్మన్లుగా కట్ల శ్రీనివాస్, గరువందుల రాజశేఖర ప్రధాన కార్యదర్శిగా గొల్లపల్లి రామచంద్రం, కోశాధికారిగా బోగ గోపికృష్ణ, ప్రచార కార్యదర్శులుగా మాసూరి ప్రార్థసారధి, జక్కుల మల్లేశం, సంయుక్త కార్యదర్శిగా మాదారపు కిషన్‌రావులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



## ఫిషరీస్ ఫెడరేషన్ ఏర్పాటు సహకార సంఘాల చట్ట విరుద్ధం

### నామినేటెడ్‌కు స్వస్తి పలకాలని ముదిరాజ్‌ల డిమాండ్



ప్రజాపక్షం/కరీంనగర్ : తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య (ఫిషరీస్ ఫెడరేషన్)కు నామినేటెడ్ పద్ధతిలో చైర్మన్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ప్రజాస్వామిక స్ఫూర్తికి, సహకార వ్యవస్థ నియమ నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని జిల్లాలోని ముదిరాజ్ సంఘ నాయకులు పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘ బాద్యులతో కలిసి మన తెలంగాణ ముదిరాజ్ మత్స్య కారుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మంద నగేష్ ముదిరాజ్ మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటైన అనంతరం పదేళ్లుగా రాష్ట్రంలో మత్స్య సహకార సంఘాల వ్యవస్థను గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. అతి పెద్ద కులమైన ముదిరాజ్‌లను గత ప్రభుత్వం చిన్న చూపు చూడడం వల్లనే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పూర్తిగా మద్దతు తెలపడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే సాంప్రదాయాన్ని కొనసాగించడం శోచనీయమన్నారు. కొత్తగా ఏర్పాటు అయిన 23 జిల్లాలకు సహకార సంఘాలను నమోదు చేసి ప్రజాస్వామిక పద్ధతిలో సహకార చట్టాల ప్రకారం 33 జిల్లాల్లో ఎన్నికలు నిర్వహించి రాష్ట్రస్థాయి సమాఖ్య (ఫిషరీస్ ఫెడరేషన్) పాలక మండలిని నియమించాల్సి ఉందన్నారు. ఈ తరుణంలో తిరిగి నామినేటెడ్ పద్ధతిలో చైర్మన్‌ను నియమించడం చట్టవిరుద్ధమన్నారు. రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాలలో ఇప్పటికే అడహక్ కమిటీలను ఎంపిక చేసుకుని జిల్లా సహకార సంఘాల నమోదు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. పూర్తి స్థాయి కమిటీల ఏర్పాటుకు సంబంధించిన ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి పాలకమండలిని నియమించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని పునరాలోచించుకుని, నామినేటెడ్ చైర్మన్‌ను నియమించే పద్ధతికి స్వస్తి పలకాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పురం రాజేశం, గోపాల్‌రావు పేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మామిడి తిరుపతి , తెలంగాణ ఫిషరీస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు మాల కనకయ్య, సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెసరు కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు కూనచ్చుల మహేందర్, జిల్లా కార్యదర్శి పప్పు సమ్మయ్య, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు సీల పర్శరాములు, ఆయా సంఘాల అధ్యక్షులు మౌటం వెంకటేష్, జెడగల శ్రీనివాస్, రేగుల రాజ్ కుమార్, తాళ్ల శేఖర్ తదితరులున్నారు.

## మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలి

### ఎంఎల్ఎ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



ప్రజాపక్షం/శంకరపట్నం : మానవతా దృక్పథంతో వైద్య సేవలందించి రోగుల గుండెల్లో వారి కుటుంబాల్లో చిరకాలం నిలిచే విధంగా ఉండాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వైద్యులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. అన్ని వృత్తులలో వైద్య వృత్తి ఎంతో విలువైనదన్నారు. ప్రాణం పోసే వైద్యులను దేవతామూర్తులతో సమానంగా రోగులు చూస్తారన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించి రోగుల ప్రాణాలను కాపాడి వారి గుండెల్లో చిరకాలం నిలవాలన్నారు. కార్యక్రమంలో వీనస్ హాస్పిటల్ డాక్టర ప్రేమ్ సాగర్, మండల పార్టీ అధ్యక్షుడు బసవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి గౌడ్, మాజీ సర్పంచ్ పల్లె పాపిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బండారి తిరుపతి, లింగంపల్లి మల్లారెడ్డి, మండల పార్టీ బిసి సెల్ అధ్యక్షుడ నాంపల్లి తిరుపతి, మెట్‌పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టె మధు, మహిళా నాయకురాలు కవ్వ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

### వొడితెల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



ప్రజాపక్షం/వీణవంక : వీణవంక మండలం రెడ్డిపల్లి, కొత్తపల్లి గ్రామాల బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుంచి దాదాపు 60 మంది వివిధ నాయకులు పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితెల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించిన ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై విశ్వాసంతో, తన మీద ఉన్న నమ్మకంతో పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు. సీనియర్, జూనియర్ అని తేడా లేకుండా సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కుటుంబ సభ్యులుగా కలిసి మెలిసి ఉండాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల కంటే హుజురాబాద్ నియోజకవర్గం నుంచి లక్ష మెజార్టీ తీసుకురావాలని కోరారు. వీణవంక మండలం కాంగ్రెస్ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, రఘుపాల్ రెడ్డి, నల్ల కొండారెడ్డి, యాదగిరి, కొండాల్ రెడ్డి, మాదాస సునీల్, కొమురయ్యలు పాల్గొన్నారు.

## మొదలైన న్యాయవాదుల నామినేషన్ పర్వం



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: జిల్లాలోని అతి పెద్ద న్యాయవాదుల సంఘమైన కరీంనగర్ బార్ అసోసియేషన్‌కు ఈ నెల 28న ఎన్నికలు నిర్వహిస్తామని ఎన్నికల అధికారి కాసుగంటి మాధవరావు తెలిపారు. మంగళవారం నుంచి బుధవారం వరకు పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ల దాఖలు, ఈ నెల 21న నామినేషన్ల పరిశీలన, 22న నామినేషన్ల ఉపసంహరణ, 28న పోలింగ్, అదే రోజు సాయంత్రం ఎన్నికల ఫలితాలను విడుదల చేస్తామని తెలిపారు. బార్ కౌన్సిల్ లెక్క ప్రకారం 1030 మంది ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వేసే అవకాశం ఉందన్నారు.

## ఘనంగా ఎంహెచ్‌పిఎస్ ఆవిర్భావ వేడుకలు

ప్రజాపక్షం/శంకరపట్నం : మాదిగ హక్కుల సాధన కోసం మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ఎంహెచ్‌పిఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రాల సంపత్ అన్నారు. సోమవారం సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా సంపత్ మాట్లాడుతూ సంఘం మాదిగ హక్కుల పరిరక్షణకై అనేక పోరాటాలు చేస్తూ ప్రతి ఒక్కరికీ తగిన న్యాయం చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మంద శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఇంచార్జి దేవునూరు కిష్టయ్య, వెంకటేస్, శంకర్, శ్రీధర్, రాజు, తిరుపతి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## మెజిస్ట్రీరియల్ విచారణ చేసి రక్షణ కల్పించాలి



ప్రజాపక్షం/కరీంనగర్ : తమ ఇంటిలో అక్రమ నిర్మాణాలు చేసి హద్దులు చెరిపివేసి చంపుతామని బెదిరింపులకు పాల్పడుతూ వేదిస్తున్న ఒంటెల సత్యనారాయణ, సుమలపై చర్యలు తీసుకోవాలని అనేకమార్లు వేడుకున్నా ఫలితం లేదని కరీంనగర్‌లోని వావిలాలపల్లికి చెందిన రమాదేవి వాపోయింది. ఈ మేరకు సోమవారం కలెక్టర్, అదనపు కలెక్టర్, డిఆర్‌వో, ఆర్డీవో, అర్బన్ తహసీల్దార్లను వేర్వేరుగా కలిసి తమ గోడు వెల్లబోసుకుని వినతి పత్రం సమర్పించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేస్తామని, హతమారుస్తామని, పోలీసులే వచ్చి ఎత్తుకెళ్తారంటూ బెదిరిస్తూ మానసికంగా వేదిస్తున్న ఒంటెల సత్యనారాయణ, సుమ, వారి అనుచరుల నుం చి ప్రాణ హాని ఉందని, కావున అధికారులు స్పందించి మెజిస్ట్రీరియల్ విచారణ చేసి రక్షణ కల్పించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## కమిషనరేట్ వ్యాప్తంగా విస్తృతంగా వాహన తనిఖీలు





ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల జాబితా వెలువడినందున ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర వస్తువులు రవాణా చేసే చర్యలు అడ్డుకట్ట వేసేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఐపిఎస్ ఆదేశాల మేరకు కమిషనరేట్ వ్యాప్తంగా కరీంనగర్ వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్ పరిధిల్లోని బస్టాండ్ ఏరియా, నాఖా చౌరస్తా, గీతాభవన్‌తో పాటు పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టారు. వాహన తనిఖీలతో పాటుగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు సైతం నిర్వహించారు. ఎన్నికల నియమావళి ముగిసే వరకు వాహన తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఎన్నికల నియమావళి పాటించాలని, ఉల్లంఘించి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని తెలిపారు.

## సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

### టిఎంకెజెఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పుట్టమధు

ప్రజాపక్షం/కరీంనగర్ : సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్టమధు అన్నారు. సోమవారం నగరంలోని ఆయన నివాసంలో తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం క్యాలెండర్ 2024ను ఆవిష్కరించి మాట్లాడారు. వార్తా కథనాల కోసం జర్నలిస్టులు తీవ్రంగా శ్రమిస్తున్నారని అభినందించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యక్రమాలను తమ వార్తల ద్వారా సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తున్నారని తెలిపారు. జర్నలిస్టులకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సేవలు ఎనలేనివని అన్నారు. కార్యక్రమంలో తెంగాణ మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేల్పుల శ్రీనివాస్ పటేల్, వెంకట్ రమన్ పటేల్, రాష్ట్ర కార్యదర్శి కామినేని మధుసూధన్ పటేల్, హరికృష్ణ పటేల్, సుగుణాకర్ పటేల్, రవి పటేల్ తదితరులున్నారు.

